


ఎంపిడిఒకు అంగన్‌వాడీల సంఘం అభినందన



ఎంపిడిఒ రాజును సత్కరిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక మండలానికి ఇంచార్జ్ డిఎల్‌పిఒ, ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న ఎ.రాజుకు ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో అందించిన ఉత్తమ సేవలకు గాను అవార్డ్ పొందిన విషయం విదితమే. దీంతో శుక్రవారం మండల అంగన్‌వాడీల సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒ రాజును అభినందించి ఘనంగా సత్కరించారు. అలాగే మరిన్ని విశిష్ట సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు సరోజినీ రాణి, లక్ష్మి కుమారి, సూర్యకుమారి, రామలక్ష్మి, ఆనందకుమారి, వరలక్ష్మి, మణి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం కోసం ఎదురుచూపు

- స్థానిక ప్రజాప్రతినిధులకు అందని వేతన బకాయిలు
- సిఎఫ్ఎంఎస్‌లో బిల్లులు పెట్టినా ప్రభుత్వం వద్ద పెండింగ్
- స్థానిక సంస్థల్లోనూ నిధుల కొరత
- రూ.7.98 కోట్లు పెండింగ్

మండల పరిషత్తు ప్రజాప్రతినిధులు గౌరవ వేతనం కోసం ఎదురుచూస్తున్నారు. 2023 జులై వరకు చెల్లించారు.నిధుల లభ్యతను బట్టి ప్రతి మూడు నెలలకోసారి జమ చేయడం ఆనవాయితీగా వస్తోంది.గత ఎడాది నవంబర్ నెలలో బిల్లు పెట్టినా నిధుల కొరతతో ఇప్పటి వరకు విడుదల చేయలేదని తెలుస్తోంది. ఆ తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పాడినా చెల్లింపుపై దృష్టి పెట్టేవారు కరవయ్యారు. ప్రధానంగా ఎంపిటిసి సభ్యుల్లో పేద, మధ్య తరగతివారు అధికంగా ఉన్నారు. సమావేశాలు, గ్రామానికి సంబంధించిన వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వెళ్లడానికి చేసిన ఖర్చులను దష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో చెల్లించాల్సిన గౌరవ వేతనం బకాయిలు సుమారు రూ.7.98 కోట్లుగా అంచనా.



రాజోలు మండల పరిషత్ కార్యాలయం

ప్రజాశక్తి - రాజోలు

ఎంపిటిసి సభ్యులకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనం ఏడాది నుంచి విడుదల కావడం లేదు. ఎంపిటిసి సభ్యుడికి నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం లభిస్తుంది. సర్పంచులకు సైతం ఇంతేమొత్తం గౌరవ వేతనం వస్తుంది. సర్పంచులకు 2023 జులై వరకూ బకాయిలను చెల్లించినట్లు అధికారులు చెబుతున్నారు. ఎంపిటిసి సభ్యుల విషయంలో జాప్యం జరుగుతూ వస్తోంది. 22 నెలల నుంచి వీరికి గౌరవ వేతనాలు విడుదల కాలేదు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 62 మండలాలు మండలాలు ఉన్నాయి. ఒక్కో మండలంలో 10 నుంచి 15 మంది వరకూ సభ్యులు ఉంటారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 1086 మంది ఎంపిటిసిలు,62 ఎంపిపిలు ఉన్నారు. ఒక్కో ఎంపిటిసి సభ్యునికి సుమారు రూ.66 వేల బకాయిలు పేరుకుపోయాయి.గత వైసిపి ప్రభుత్వం వీరి వేతనాల విడుదల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ప్రస్తుతం కూటమి ఏర్పడి ఎడాది పూర్తయినా తమ గౌరవ వేతన బకాయిలు విడుదలయ్యే చర్యలు తీసుకోవడం లేదని ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

22 నెలలుగా పెండింగ్..!

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు 2023 జులై వరకు గౌరవ వేతనం చెల్లించారు. 22 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. మరో వైపు జడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలకు తక్కువగా అభివృద్ధి నిధులు కేటాయించడంతో తాము అనుకున్న అభివృద్ధి చేయలేకపోయామని వాపోతున్నారు.నిధుల కేటాయింపు ఎక్కువగా జరగకపోవడంతో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు నిరాశగా ఉన్నారు. గౌరవ వేతనాలైనా వస్తాయని అనుకుంటే అవీ రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్‌కు స్టాంప్ డ్యూటీ, మినరల్, మైనింగ్ సెస్, వినోదపు పన్నుల రూపంలో నిధులు వచ్చేవి. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సెస్సు,పన్నుల రూపంలో వచ్చే నిధులు రాలేదు. అలాగే జనాభా ప్రాతిపాదికన సంవత్సరానికి ప్రతి వ్యక్తిపై రూ.8 చొప్పున నిధులు వచ్చేవి. అవీ రాలేదు. దీంతో నిధుల కేటాయింపు అధికంగా జరగలేదు. 15వ ఆర్థిక సంఘం, స్పెషల్ గ్రాంట్, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్లు మాత్రమే వచ్చాయి. వాటినే జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులకు అభివద్ధి నిధులు కేటాయించారు.

గౌరవ వేతనాలు ఇలా..!

సర్పంచి, ఎంపిటిసి సభ్యులకు నెలకు రూ.3వేలు, ఎంపిపి, జడ్‌పిటిసి సభ్యులకు రూ.6వేలు. సర్పంచులు పంచాయతీకి చెందిన నిధులు సర్దుబాటు చేసుకున్నా ఎంపిటిసిలు, జడ్‌పిటిసి సభ్యులకు ఈ వెసులుబాటు లేదు.

గౌరవ వేతనం వెంటనే అందించాలి..

22 నెలల నుంచి గౌరవ వేతనాలు ఇవ్వడం లేదు. ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. 15వ ఆర్థిక సంఘం నిధులు కొంత వస్తున్నప్పటికీ ఎస్ఎఫ్‌సి నిధులు మాత్రం రావడం లేదు. ఎన్నికల్లో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి గెలిచాం. అటు ప్రజల్లో, ఇటు అధికారుల్లో గౌరవం ఉంటుందని భావించాం. గౌరవ వేతనాలు ఇప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- చెల్లింగి లక్ష్మీ ఈశ్వరి, ఎంపిటిసి సభ్యురాలు రాజోలు

గత ఏడాది ఆగస్టు వరకు నిధులు మంజూరయ్యాయి


రాజోలు మండప పరిషత్ కు సంబంధించి 21 మంది ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. వారికి 2023 ఆగస్టు నుంచి 2024 ఆగస్టు వరకూ రూ.8.17 లక్షలు మంజురయ్యాయి. వాటిని ఎంపిటిసి సభ్యుల ఖాతాలకు జమ చేస్తాం. మిగిలిన 10 నెలల గౌరవ వెతనాలు రూ.7.26 లక్షలు ఇంకా విడుదల కాలేదు.త్వరలో వాటిని కూడా ప్రభుత్వం అందిస్తుంది.

-కె.వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ రాజోలు


ఎండుతున్న పొలాలు.. ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఎండగండి పరిసర ప్రాంతాల్లో తొలకరి పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎండగండి పరిసర ప్రాంతాలకు వరి పండిస్తున్న రైతులు సాగునీటి కోసం టేకు డ్రెయినేజీపై ఆధారపడతారు. అయితే ఈ టేకు డ్రెయినేజీ వెంబడి ఉన్న పంట పొలాలకు వెళ్లే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నెలరోజుల క్రితం పాడయింది. దీని స్థానంలో విద్యుత్ శాఖ అధికారులు వేరే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటివరకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో ఎండగండి పరిశర ప్రాంతాల్లో వరి పండించే రైతులకు సాగునీరు అందడం లేదు. దీనితోడు గత నెల రోజులుగా తీవ్ర వర్షాభావం నెలకొంది. సాగునీరు అందక వర్షాలు కురవక, మోటర్లు వేసుకుని నీరు తోడుకుందామంటే ట్రాన్స్‌ఫార్మర్లు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదని మరింత ఆలస్యం అయితే ఉన్న పంట పూర్తిగా ఎండిపోయి నష్టాలు మిగులుతాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే టేకు డ్రెయినేజీపై ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను పునరుద్ధరించాలని ఎండగండి పరిసర ప్రాంతాలు రైతులు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



వర్షాభావంతో, నీరు లేక ఎండిన తొలకరి పంటచేలు



నిడసన మెట్ట వద్ద బీటలు వారి ఎండిపోతున్న వరిచేలు

అందని సాగునీరు

కపిలేశ్వరపురం: అచ్యుతాపురం, నిడసన మెట్ట, గ్రామాల పరిధిలోని వరి పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల వేసిన వరి నాట్లకు నీరందక ఎండిపోయి బీటలు వారుతున్నాయి. పలువురు రైతులు మోటార్ల ద్వారా నీరు తోడుకుంటూ పంటచేలును కాపాడుకుంటున్నారు. సాగునీరందక ఇబ్బందులు పడవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు. పంట కాలువల నుండి శివారు భూములకు నీరు సరఫరా కావడం లేదని దీంతో వరి పంటను ఎలా దక్కించుకోవాలో తెలియడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి పంటచేలుకు సాగునీందించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సహకార సంఘాలతో రైతుకు ప్రయోజనం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సహకార సంఘాలను బలోపేతం చేసి వాటి ద్వారా రైతులకు ప్రయోజనాలు చేకూర్చేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు.గొల్లవిల్లి సహకార సొసైటీ అధ్యక్షునిగా శుక్రవారం మంచెం బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ, డైరెక్టర్‌లు తోకల సుబ్బారావు, పాటి సత్యనారాయణను ఎంఎల్ఎ ఆనందరావు సత్కరించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సత్కరించిన వారిలో సర్పంచ్ లు జొన్నాడ శ్రీదుర్గ, చిక్కం పెదబాబు, నల్లా బాపండి, పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, రైస్ మిల్లర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, సొసైటీల అధ్యక్షులు చిక్కం ఉమేష్, ఆకేటి పెద్ద, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణను సత్కరిస్తున్న ఎంఎల్ఎ

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో సిసి రహదారుల నిర్మాణానికి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులు రూ.17 లక్షలతో రెవెన్యూ ప్రాంగణంలో నుంచి మూడు విభాగాలుగా రహదారుల నిర్మాణానికి ఎంఎల్ఎ భూమిపూజ చేశారు. రహదారుల అభివద్ధి ద్వారా గత కొన్నేళ్లుగా రెవెన్యూ ప్రాంగణాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఆలమూరు డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, సబ్ రిజిస్టర్ సరోజినీ కుమారి, ఎపిఒ అరుణ కుమారి, సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదల సత్తిబాబు, నాగేశ్వరరావు, సొసైటీ చైర్ పర్సన్ ఒంటిపల్లి సతీష్, కూటమి నేతలు రామానుజుల శేషగిరిరావు, ఈదల నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ కార్యాలయప్రాంగణంలో శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు వెళుతుందని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మండల కేంద్రం ఆలమూరులో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన కూటమి శ్రేణులతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివద్ధి ఫలాల గురించి ఆరా తీశారు. సమస్యలు ఏమన్నా ఉంటే తెలియజేయాలని కోరారు. సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాలు సైతం వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, సొసైటీ చైర్ పర్సన్ వంటిపల్లి సతీష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జడ్‌పిటిసి సభ్యులు రామానుజుల శేషగిరిరావు, దండంగి మమత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో శుక్రవారం ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఒ డి. అఖిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు వాటి పరిష్కారం కేసులు వివరాలు వాటి పరిష్కారాల గురించి చర్చించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు స్థితిగతులు నిర్వహణ వంటి విషయాలపై మండల అభివృద్ధి అధికారులు, మండల రెవెన్యూ అధికారులు స్వయంగా వెళ్లి హాస్టల్లో పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కె.గంగవరం మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు

కార్టూ'నిజం'



సూపర్ సిక్స్ అమలు చేయకుండా మోసం

ప్రజాశక్తి - అంబాజీపేట

సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని నియోజకవర్గ పరిశీలకులు పెనుమాత్స చిట్టి రాజు కూటమి ప్రభుత్వం తీరును విమర్శించారు. అంబాజీపేటలో శుక్రవారం మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిట్టిరాజు మాట్లాడుతూ ఏడాదికాలంలో సిఎం చంద్రబాబు మోసం కారణంగా ప్రజలు ఎంత నష్టపోయారనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం అమలు చేస్తున్న అరకొర పథకాలు వైసిపి పోరాటంతో అమలుకు నోచుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, సీనియర్ నాయకులు పికె.రావు, వక్క లంక రాధాకృష్ణ, పేరు శ్రీను, మందపాటి కిరణ్, డి.సత్య మోహన్, పితాని శెట్టి, చిరతపూడి సర్పంచ్ కోట బేబీరాణి, మద్దింశెట్టి మల్లిబాబు, జి.కుమారస్వామి, రాష్ట్ర, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



అంబాజీపేటలో మాట్లాడుతున్న నాయకులు

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఆరో రోజైన శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.ఈ శిబిరాన్ని ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ.నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని,షరతులు లేకుండా ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ రమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గత సమ్మె కాలంలో జరిగిన ఒప్పంద హామీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు పలు ఆటో యూనియన్ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ శిబిరంలో ఎస్ అజయ్ కుమార్, ఎన్ అరుణ్ కుమార్, జి.రమేష్, శ్రీనివాసరావు, వైవి. రమణ, ఎ.సత్తిబాబు, వై.ప్రసాద్, ఎస్.రామరాజు, జి.వెంకటేశ్వర రావు, కె.శివ, కె.గోవిందు, కె.శరత్ పలువురు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న మునిసిపల్ కార్మికులు

వ్యాయామంతోనే మెరుగైన ఆరోగ్యం

షేక్ కాశీమ్

ప్రజాశక్తి - రాజోలు

నిత్యం వ్యాయామం చేయడం వలన అనారోగ్య సమస్యలు దరిచేర వని, ఆరోగ్యం మెరుగుపడుతుందని న్యూ ఆంధ్ర బాడి బిల్డర్స్ ఆసోషియోషన్ ప్రధాన కార్యదర్శి, జిమ్ కోచ్ షేక్ కాశీమ్ అన్నారు. రాజోలు మండలం పొదలాడలోని రియల్ జిమ్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వ్యాయామంపై శ్రద్ధ లోపించిందన్నారు. సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల మోజులో యువత పిల్లలు, పెద్దలు పడి వ్యా యామానికి దూరంగా ఉంటున్నారన్నారు. విద్యార్థులు, యువత ఆటల మీద దృష్టి సారించాలని ఆయన సూచించారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకునే చిట్కా మన చేతుల్లోనే ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన జీవితాల్లో ఎదురవుతున్న అధిక వత్తిడి, ఆహార అలవాట్లలో మార్పుల కారణంగా బలహీనతలు వస్తున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మానసిక వత్తిడి తగ్గి, ఆహార నియమాలు పాటించడం ద్వారా బలహీనతలను జయించ గలుగుతామన్నారు. ముందుగా జిమ్ సభ్యులు అంతా కలిసి కాశీమ్‌ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో న్యూ ఆంధ్ర బాడి బిల్డర్స్ ఆసోషియోషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరంపూడి త్రీమూర్తులు, సహాయ కార్యదర్శి కట్టా శ్రీను, వల్లూరి విజయ్ కుమార్, రియల్ జిమ్ అధినేత సూరంపూడి రామకృష్ణ, కాంద్రేగుల రామకృష్ణ, తెన్నేటి కిషోర్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.



షేక్‌కాశీమ్‌ను సత్కరిస్తున్న జిమ్ సభ్యులు

చిరు ధాన్యాల సాగుతో అధిక లాభాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను తెచ్చే చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించాలని జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ ఎం.నంద కిషోర్ సూచించారు. మండలంలోని కొత్తలంక పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం నందు వ్యవసాయ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం చిరు ధాన్యాల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన నంద కిషోర్, ఎడిఎ గౌతమ్ చిరు ధాన్యాల సాగులో పాటించాల్సిన మెలకువలు వివరించారు. చిరు ధాన్యాల పంటలలో ప్రోటీనులు, పీచుపదార్థాలు, కాల్సియం, మెగ్నీషియం, జింక్ వంటి పోషక విలువలు అధికంగా ఉంటాయన్నారు. ఈ పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, ప్రకృతి వ్యవసాయ రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహనా సదస్సులో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు



జనసేన పార్టీ అధినేత పవన్‌తో ఓగూరి భాగ్యశ్రీ

ముమ్మిడివరం ఎఎంసి ఛైర్‌పర్సన్‌గా భాగ్యశ్రీ

ప్రజాశక్తి - కాట్రేనికోన,ముమ్మిడివరం

ముమ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ నియామకంపై గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. అనేక మంది ఆశావహుల అంచనాలను తారుమారు చేస్తూ అధిష్ఠానం అనూహ్యంగా ఓగూరి భాగ్యశ్రీని ఛైర్‌పర్సన్‌గా ప్రకటించింది. దీంతో ముమ్మిడివరం మార్కెట్ కమిటీ జనసేన వశమైనట్లయింది. కాట్రేనికోన గ్రామం జనసేన పార్టీకి చెందిన దళిత మహిళ అయిన భాగ్యశ్రీని ఎఎంసి ఛైర్మన్‌గా ప్రకటించడంతో ఆయా వర్గాలలో హర్షం వ్యక్తమవుతోంది. ఈమె మాజీ మంత్రి మోకా శ్రీవిష్ణుప్రసాదరావు కుమార్తె. ప్రస్తుత టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టరు మోకా ఆనందసాగర్ చెల్లెలు. ఈమె ప్రస్తుతం కాట్రేనికోన మండల నీటి సంఘంలో డైరెక్టరుగా కొనసాగుతున్నారు. కాట్రేనికోన మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మోకా బాల ప్రసాద్‌కు ఈమె స్వయానామేనత్త. ఆమె ఎన్నికతో జనసేన నాయకులు ,కార్యకర్తలు అనందం వ్యక్తం చేశారు.

ఐఐటి విద్యార్థి రాజుకు అభ్యుదయ సంఘం అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

జెఇఇ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభను కనబరిచి సంధిపూడికి చెందిన విద్యార్థి తోట మోహన్ నాగ వీర వెంకటరాజు ముంబై ఐఐటి కళాశాలలో సీటు సాధించాడు. శుక్రవారం మండపేట మండలానికి చెందిన కాపు అభ్యుదయ సంఘం ప్రెసిడెంట్ జిన్నూరి సాయిబాబు, వర్రే సత్యనారాయణ, యాళ్ల శ్రీను, మెండు బాపిరాజు, ఈలి తాతజీ, దూలం నాగు తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థికి సత్కారించి అభినందించారు. అలాగే రాబోయే కాలంలో చదువుకి ఏ అవసరం వచ్చినా మా సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థి చదువుకి ఉపయోగించాలని కొంత నగదును అందజేశారు. మండపేట కాపు అభ్యుదయ సంఘానికి ఆ విద్యార్థి తండ్రి తోట వెంకటేశ్వర్లు కతజ్ఞతలు తెలిపారు.

20న ఎపిపిఎస్‌సి పరీక్ష నిర్వహణ


సమావేశంలో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

జిల్లాకు సంబంధించి 386 మంది రాత పరీక్షకు హాజరు

ప్రజాశక్తి - అమలాపురం

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 20న కంప్యూ టర్ బేస్డ్ రాత పరీక్ష డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాల జీ కళాశాల, స్థానిక భట్లపాలెం బివిసి ఇనిస్టిట్యూట్ ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల నందు నిర్వహిస్తారని జెసి టి.నిషాం తి వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రాత పరీక్ష నిర్వహణకు సంబం ధించి వివిధ శాఖలతో సమన్వయ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాకు సంబంధించి 386 మంది ఈ యొక్క రాత పరీక్షకు హాజ రుకానున్నారని అన్నారు. వీరిలో శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నా లజీ లో 206 మంది హాజరు అవుతారని, భట్లపాలెం ఇంజినీరింగ్ కళాశాల నందు 180 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు వెరసి జిల్లా వ్యాప్తంగా 386 మంది హాజరుకానున్నార న్నారు. ఈ యొక్క రాత పరీక్ష ఈనెల 20న ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సా యంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో ఉప తహశీల్దార్ గోపాలకృష్ణ, బివిసి ఇంజినీరింగ్ కళాశాలలో ఉప తహశీల్దార్ సుబ్రహ్మణ్యేశ్వర రావు లైజ న్ అధికారులుగా వ్యవ హరించాలన్నారు. ఈ రోజే కళాశాలలను సందర్శించి ఆన్లైన్ రాత పరీక్ష నిర్వహిం చేందుకు కంప్యూటర్లు సిద్ధంగా ఉన్నది లేనిది ముందస్తు పరిశీలన చేయాలన్నారు. విద్యుత్ సరఫరా కు బదులుగా ప్రత్యా మ్నా య ఏర్పాట్లు కూడా చేపట్టాలన్నారు. మునిసిపల్ కమిషనర్, డిపిఒ శానిటేషన్ తాగునీటి ఏర్పాట్లు చేప ట్టాలన్నారు. ఎపిఇపిడిసిఎల్ ఇంజినీర్లు నిరంత రాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సి సి టీవీ సర్వైలెన్స్ కనెక్షన్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు స్థానిక ఆర్డిఓ వారు పోలీస్ శాఖ సమన్వయంతో పరీక్ష సమయాలలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతోపాటు శాంతి భద్రతల పరిరక్షణ, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఎటు వంటి జిరాక్స్ షాపులు తెరవ కుండా మూయించి వేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రెండు పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ప్రాథమిక వైద్య సేవలతో ఏర్పాటు చేయా లన్నారు.ఎపిఆర్‌టిసి వారు అభ్యర్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను నడపాలన్నారు రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పారదర్శ కంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి సమ న్వయం వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర , మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, వివిధ శా ఖల అధికారులు పాల్గొ న్నారు.

నేరాలు ఘోరాలు

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు శివారు బహిరంగ ప్రాంతంలో కోడి పందేలు జరుగుతున్నాయని సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండల పరిధి గ్రామాల శివారు బహిరంగ ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు వివరాలు అందాయన్నారు. దీంతో పోలీసుల గస్తీతో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం గుమ్మిలేరు శివారు ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసి, రూ. 3,090 నగదు తో పాటు రెండు కోళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ అన్నారు.

హత్య కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - రాజోలు

ప్రియురాలిని అత్యంత కిరాతంగా హత్య చేసిన ప్రియుడును పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను రాజోలు సీఐ టివి.నరేష్ కుమార్ వెల్లడించారు. ఈ నెల 16 వ తేదీ రాత్రి బి.సావరం సిద్ధార్థ నగర్ రెండవ వీధిలో తల్లి, నాలుగేళ్ల కుమారుడుతో కలసి అద్దె ఇంట్లో నివాసముంటున్న ఒలేటి పుష్పను రాజోలు కోళ్ల వారి వీధికి చెందిన షేక్ షమ్మా చాకుతో పొడిచి చంపాడని, అడ్డు వచ్చిన తల్లి, సోదరుడి పైనా చాకుతో దాడి చేశారని అన్నారు. మృతురాలికి వివాహమై భర్తతో గొడవల కారణంగా విడిపోయిందని అన్నారు. షేక్ షమ్మాతో పుష్పకు పరిచయం ఏర్పడి ఏడాది కాలంగా సహజీవనం చేస్తున్నారని అన్నారు. చెడు అలవాట్లకు బానిస అయిన షమ్మా డబ్బుల కోసం మృతురాలి పుష్పను కొట్టేవాడని అన్నారు. బుధవారం రాత్రి పుష్ప కంప్యూటర్ క్లాస్ అని అమలాపురం తీసుకువెళ్లి తిరిగి వచ్చేటప్పుడు బోడసకర్రు బ్రిడ్జి పై ఆపి పుష్పతో డబ్బులు గురించి గొడవ పడి కొట్టాడని అన్నారు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత రాత్రి 10.30 సమయంలో మృతురాలి తల్లి, సోదరుడు వినాయక్ కలసి పుష్పను ఎందుకు కొట్టావు అని షమ్మాను అడగగా మీరు ఎవరు నన్ను అడగడానికి అని కబోర్డులో ఉన్న చాకుతో వారిపై దాడి చేసి గాయపరిచాడు. అడ్డు వచ్చిన పుష్ప ఎడమ వైపు గుండెపై చాకుతో పొడవుగా విపరీతంగా రక్త స్రావమై అక్కడిక్కడే చనిపోయిందన్నారు. మృతురాలి తల్లి గంగ ఫిర్యాదు మేరకు కేసు మేరకు కేసు నమోదు చేశారన్నారు. కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి రాజోలు సిఐ నరేష్ కుమార్, ఎస్ఐ బి. రాజేష్ కుమార్ తమ సిబ్బంది తో కలసి గంటల వ్యవధిలో నిందితుడు షమ్మా ను అరెస్టు చేసి కేసును చాకచక్యంగా చేధించారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట - పిఠాపురం రోడ్డులో విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి చెందాడు. విద్యుత్ సరఫరా నిలిపివేసి ఉన్నప్పటికీ విద్యుత్ తీగలకు సరఫరా రావడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. హర్ష లిమిటెడ్ కంపెనీకి సంబంధించి పిఠాపురం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా విద్యుత్ లైన్ మార్పు పనులు చేపట్టారు. కొందరు ప్రైవేటు కార్మికులు విద్యుత్ స్తంభంపై వున్న వైర్లను మారస్తుండగా విద్యుత్ లైన్ వైరు తెగిపడి 11 కెవి వైరుపై పడడంతో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా జరిగి స్తంభంపై పనిచేస్తున్న సామర్లకోట గణేష్ కాలనీకి చెందిన నులక బేతాలు (32)కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానికులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న సమయంలో బేతాలు మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితు కుటుంబం ఆసుపత్రి వద్ద నిరసన చేపట్టారు. మృతునికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై సిఐ ఎ.కృష్ణ భగవాన్ దర్యాప్తు చేస్తున్నారు

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై శుక్రవారం వ్యవసాయ శాఖ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. లింగంపర్తిలోని శ్రీకనక మహాలక్ష్మి ఎరువులు విత్తనాలు దుకాణంలో నిలువల వ్యత్యాసాలు, సరైన పత్రాలు లేని పురుగు మందులను అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో 15,725 మెట్రిక్ టన్నులు వ్యత్యాసాన్ని అధికారులు గుర్తించారు. వీటి విలువ రూ.1,18,503 ఉంటుందని అధికారులు తెలిపారు. దుకాణదారుడుపై 6 ఎ కేసు నమోదు చేశామన్నారు.

రికార్డుల్లేని బైకులు స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

కాట్రావులపల్లిలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు వారి సిబ్బం ది శుక్రవారం ప్రత్యేక బలగాలతో కలిసి కార్డెన్ అండ్ చర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్‌లో రికార్డ్స్ లేని 13 బైక్స్‌ను గుర్తించి సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలివి.. తాటిపర్తి పెద్ద రామాల యం వీధిలో ఉండే అమరాది శ్రీనివాస్ (39) బైకు పైనుంచి కింద పడ గాయపడ్డాడు. కాకినాడ ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి శు క్రవారం మృతి చెందాడు. దీనిపై గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుమార్తెతో సహా మహిళ అదృశ్యం

ప్రజాశక్తి - సీతానగరం

సింగవరం గ్రామానికి చెందిన సబ్బితి మునికన్య, కుమార్తె సృజనతో కలిసి అదృశ్యమైంది. ఈ నెల 17న కుమార్తె కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఆమె భర్త సబ్బితి కృష్ణరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి వారి ఆచూకీ లభించలేదు. ఆచూకీ తెలిస్తే 9440904829, 9440904832 నెంబర్లకు సమా చారం ఇవ్వాలని సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

పచ్చదనంపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- మామిడికుదురు

మై భారత్ కాకినాడ ఆధ్వర్యంలో ఆక్సిజన్ అసోసియేషన్ సంస్థ 'పచ్చదనమే పునాదిగా పచ్చటి భవిష్యత్తు - తల్లి కోసం ఒక చెట్టు' అనే అంశంపై వాస్యరచన పోటీలు శుక్రవారం బోయి భీమన్న గెయిల్ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించారు. ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కటికిరెడ్డి గంగాధరం మాట్లాడుతూ మొక్కలు పెంచడం పట్ల,చ్చదనంపై యువత ఆలోచన విధానం వ్యాసరచన పోటీలు ద్వారా మరింత మెరుగు పడుతుందన్నారు. కార్యక్రమం లో గెయిల్ ట్రైనింగ్ సెంటర్ సురేష్ , లీలా, నాగమణి, యువత పాల్గొన్నారు.

బిజినెస్ పాయింట్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడిలో అమ్మ సూపర్ మార్కెట్ కి సమీపంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బిజినెస్ కరెస్పాండెంట్ పాయింటును శుక్రవారం స్థానిక ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్ రాజాలతో కలిసి ఎంఎంపీ హరీష్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు గుత్తుల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోనలో నకిలీ విత్తనాల బారినపడి రైతులు లబోదిబోమంటున్నారు. కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని వెంకమ్మ చెరువు గ్రామానికి చెందిన సుమారు 20 మంది రైతులు కాట్రేనికోనలోని ఒక ప్రముఖ ఎరువుల దుకాణంలో భారతి కంపెనీ విత్తనాలు కొనుగోలు చేశారు. ఒక్కొక్క బస్తా ధర రూ 1300 చొప్పున చెల్లించారు. మొలకలు సరిగా రాకపోవడంతో నిరాశ చెందారు. దీంతో సదరు డీలర్ను నిలదీశారు. వేరే కంపెనీ బస్తాలు ఇప్పిస్తానని ఆయన చేతులు దులుపుకున్నాడు. చేలో వచ్చిన కొద్దిపాటి మొలకల్ని బాధిత రైతులు తొలగించారు. ఇప్పటికే నారు వేయటం చాలా ఆలస్యమైందని, మరలా విత్తనాలు తెచ్చి చల్లిన తర్వాత మొలకలు వస్తాయో లేదోనని వీరు ఆందోళన చెందుతున్నారు. నకిలీ విత్తనాల విషయం బయటకు పొక్కడంతో సరఫరాదారులు హడావుడిగా బాధితుల దగ్గరకు వెళ్లి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ విషయంలో తమకు న్యాయం జరగకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని బాధిత రైతుల్లో కొంతమంది పేర్కొన్నారు. ఈ విషయమై వ్యవసాయాధికారి మృదులను వివరణ కోరగా ఇటువంటి ఫిర్యాదు రైతుల నుంచి తనకు అందలేదన్నారు. అయినప్పటికీ ఈ విషయమై తన సిబ్బందికి సూచనలు చేశారన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

కారంచేడు పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - ఆలమూరు

కారంచేడు ఘటనకు 40 ఏళ్ల దళితుల ప్రతిఘటన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జె.సత్తిబాబు అన్నారు. ఆయన అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం బడుగువానిలంకలో కారంచేడు మతులకు సంస్మరణ సభ నిర్వహించారు. న్యూ డెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు పి.వెంకట నాయుడు, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్.ఏసు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంటా బాలరాజు, పార్టీ డివిజన్ నాయకులు తూలూరి ప్రేమనందం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతోనే విజ్ఞానాభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రంథాలయాలతోనే సమాజంలో విజ్ఞానాభివద్ధి సాధ్యమవుతుందని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మండల ప్రజా పరిషత్ నుంచి రూ.6 లక్షలు, గ్రామపంచాయతీ నుంచి రూ.4 లక్షలు మొత్తం రూ.10 లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరు కాగా వెచ్చించి నూతనంగా నిర్మించిన ఆలమూరు శాఖా గ్రంథాలయం పై అంతస్తు భవనాన్ని శుక్రవారం ఎంఎల్ఎ ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, ఎంపిడిఒ ఎ.రాజు మాజీ ఎఎంసి ఛైర్మన్ ఈదల నల్లబాబు, గ్రంథాలయ అధికారి టి.నమశివాయ, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నేత రాంబాబు ఇంటికి విచ్చేసిన బొత్స

ప్రజాశక్తి - మండపేట

వైసిపి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండపేట గాంధీనగర్ ఒకటవ వీధిలో వైసిపి నేత ఓం జ్యూలరీస్ అధినేత కొమ్ము రాంబాబు ఇంటికి శుక్రవారం విచ్చేశారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి ఆయనకు స్వాగతం పలికారు. మండపేట సూర్య కన్వర్షన్ లో జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం బొత్స సత్యనారాయణ కు దగ్గర బంధువులైన కొమ్ము రాంబాబు, పతివాడ రమణ లు ఇంటికి వచ్చారు. రాంబాబు మాతృమూర్తిని పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బొత్స వెంట జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసిపి నాయకులు ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా

ప్రజాశక్తి - మండపేట

మండపేటను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని, కాఫీ హోటళ్ల, ఇతర వాణిజ్య వ్యాపార సంస్థలు ప్లాస్టిక్ కవర్లు, వినియోగిస్తే వారికి జరిమానాలు విధిస్తామని మునిసిపల్ కమిషనర్ టివి. రంగారావు పేర్కొన్నారు. శుక్రవారం మండపేట పురపాలక సంఘం కార్యాలయం లో వార్డు సచివాలయ సిబ్బంది తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ ఆఫీసర్, మేనేజర్ జెవియస్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సేవ్ ది పీపుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం


విద్యార్థి తల్లికి చెక్కు అందజేస్తున్న డిఆర్ఓ

సేవ్ ది పీపుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.కుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్ నందు డిఆర్ఓ రాజకుమారి చేతుల మీదుగా రూ.20 వేలు చెక్కును విద్యార్థి తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాజకుమారి మాట్లా డుతూ రాజోలు గౌతమ్ మోడల్ స్కూల్లో ఏడోవ తరగతి విద్యను నభ్యసిస్తున్న గెద్దాడ భారత్ కుమార్, తొమ్మిదవ తరగతి చదు వుతున్న మానస విద్యార్థులకు సేవ్ ది పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20 వేలు ఫీజు నిమిత్తం చెక్కును అందించారన్నారు. విద్యార్థి తండ్రి కరోనాతో మరణించడంతో కుటుంబం ఆర్థికంగా దెబ్బతిందని ట్రస్ట్ సభ్యులు గుర్తించి పిల్లలకు చదువు నిమిత్తం ట్రస్ట్ సహ కారంతో ఆర్థిక సాయం అందించారన్నారు. సేవ్ ది పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 36 మంది పేద విద్యార్థులను భవిష్య త్తును తీర్చిదిద్దాలని సంకల్పంతో సంస్థ చేస్తున్న కషి అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో సేవ్ ది పీపుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుంకర సుధీర్, ట్రస్ట్ సభ్యులు మానస సుప్రియ, నవ్య, నాగ దుర్గా, రాజు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ఐక్య పోరాటం

ప్రజాశక్తి - మండపేట


సమస్యలపై మాట్లాడుతున్న బాపూజీ

అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు ఐక్యంగా పోరాటం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, కోనసీమ జిల్లా అధ్యక్షులు మద్దాల బాపూజీ పిలుపునిచ్చారు. శుక్రవారం మండపేట తహశీల్దార్ కార్యాలయం మీటింగ్ హాలులో మండపేట తాలూకా ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. తాలూకా అధ్యక్షులు ఎంవివిఎన్.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాపూజీ పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ డిఎ లు, పిఆర్‌సి కమిషనర్ ఏర్పాటు, ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిల పై ఈనెల 25, 26 తేదీలలో విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కాశీభట్ల రామసూరి నారాయణ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఉద్యోగుల కీలక నిర్ణయాలు చేయనున్నటు తెలిపారు. ఉద్యోగులు అధైర్యం పడవద్దని ఎపిజిఇఎ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం హామీ అమలు కు రాష్ట్రంలో వివిధ ఉద్యోగ సంఘాల తరపున సూర్యనారాయణ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారనితెలిపారు.ఈ నేపథ్యంలో కోనసీమ జిల్లాలోని అన్ని తాలూకాలలో ఎపిజిఇఎ సమావేశాలు జరిపి నూతన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని బాపూజీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆలమూరు, రాయవరం, మండపేట మండలాల తాలూకా నాయకులు ఎంవివి వివఎన్.ప్రసాద్, విఆర్‌ఒల జిల్లా ఉపాధ్యక్షులు బలుసు రామకృష్ణ, కె.జ్యోతి కుమార్, ప్రభుదాసు, వెంకటేశ్వరరావు, జేజి బాబు, రవి, వెంకాయమ్మ, మేరీ, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.


సారె పంపుతున్న బాలబాలజీ స్వామి ఆలయ సహాయ కమిషనర్

కనక మహాలక్ష్మి అమ్మవారికి సారె

ప్రజాశక్తి - మామిడికుదురు

బాల తిరుపతి అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి దేవస్థానం నుంచి శుక్రవారం గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పించామని ఆలయ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ తెలిపారు. బాల బాలాజీ ఆలయం నుంచి ఊరేగింపుగా పట్టుచీర, జామారు గజమాల, పరిమళ పుష్పాలు, మూడు కావిల్లు చలిమిడి వడపప్పు, పానకము, పండ్లు, లడ్డూలు, పలు రకాల స్వీట్లు భక్తితో సమర్పించామన్నారు గ్రామం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ విశేష కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ సహాయక కమిషనర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో యాత్రికులు గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి. సత్యనారాయణను అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

పాశర్లపూడి లంకలో సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లంక లో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న సీసీ రోడ్లకు ఎమ్ ఎల్ ఎ గిడ్డి సత్యనారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామీణ రహదారుల అభివద్ధికి ఉపాధి హామీ చట్టం ద్వారా నిధులు మంజూరవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుల సంఘం సమావేశం

ప్రజాశక్తి - రావులపాలెం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏకలవ్య ఎరుకుల సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం రావులపాలెం ఇందిరా కాలనీ వద్ద గల ఎస్‌సి కమ్యూనిటి భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మానుపాటి గోవిందు, సంఘడాల వెంకటరమణ, మానుపాటి రామకృష్ణ, జెఎసి ఉద్యోగ సంఘాలు అధ్యక్షుడు అమలదాసు శ్రీను హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కార్యక్ర మంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మొగిలి నాగ మునియ్య,భారత జాజి, మానుపాటి సత్తిబాబు,గాడా రాంబాబు, కంపశెట్టి దుర్గాప్రసాద్, గాడా నాని,సింగం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

సచివాలయంలో ఎంపిపి స్కూల్ అంగన్‌వాడీ 28 సెంటర్‌ను డెంగీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంబాజీపేట పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పా రావు సందర్శించారు. వ్యక్తిగత పరిశుభ్రతకు తదితర ఆరోగ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌వి శాంతా కుమారి, ఎంపిహెచ్ఎ జెవి ఎస్ ఆర్.ప్రసాద్, హెచ్ఎం ఎ.నాగ పావని, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

డొక్కా సీతమ్మ సేవా సమితి సేవలలు ప్రశంసనీయమని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ కృష్ణ అన్నారు. సమితి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ర్యాలి గ్రామంలో స్థానిక అన్నపూర్ణ డే కేర్ హోమ్ నందు డొక్కా సీతమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో 50 మందికి వస్త్రాలు, దుప్పట్లు, గొడుగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. సేవలందిస్తున్న అనూస్ సంస్థ కోశాధికారి కాశీ అన్నపూర్ణ దంపతులను సేవాసమితి సభ్యులు సత్కరించారు.

బైకు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని చొల్లంగిలోని గురజనాపల్లి కూడలి వద్ద జాతీయ రహదారి దాటుతుండగా బైకు ఢీకొని ఒక మహిళ మృతి చెందినట్లు కోరంగి ఎస్ఐ. పి.సత్యనారాయణ తెలిపారు. చొల్లంగికి చెందిన పుల పకూర మరియమ్మ (49) శుక్రవారం జాతీయ రహదారి దాటుతుండగా యానాం నుంచి వస్తున్న బైకు బలంగా ఢీకొనడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కాకినాడ తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిందని తెలిపారు. మథతురాలికి భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ఇసుక అక్రమ వ్యాపారంపై కేసు నమోదు

ప్రజాశక్తి-కోటనందూరు

మండల కేంద్రమైన కోటనందూరులో తుని-నర్సీపట్నం రోడ్డుకు సమీపంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక అమ్మకం నిర్వహిస్తున్న వ్యక్తిపై ఎస్ఐ టి.రామకృష్ణ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దారు టి.సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న నేపథ్యంలో, ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను డంప్ చేసి విక్రయిస్తే వారిపై, తాండవ నదిలో ఇసుక త్రవ్వకాల్లో వసూళ్లకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

సిఐ టౌన్ ఎం.శేఖర్ బాబు, ఎంవిఐ వి.శ్రీనివాస్ ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటిం చాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కెవి.రమణారెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.